
కథ

# కార్పొరేట్ కల్చర్

-జీవన్



ఎన్నిసార్లు జేబు తడుముకున్నా ఒకే ఒక్క కాయిన్ చేతికి తగులుతోంది. నడవాల్సిందిఁ రెండు కిలోమీటర్లు. పోనీ, బస్సెక్కితే... చేతిలోని చివరి అస్త్రాన్ని అత్యవసరమైతే తప్ప ఎవ్వడూ ప్రయోగించడు. క్యాలండర్‌లో వర్షాకాలమొచ్చినా ఇంకా తొలకరి కూడా మొదలుకాలేదు. ఎండలు మండిపోతున్నాయి. చెమటకు ప్యాంటూ, షర్టూ తడిసి ముద్దయ్యాయి. ఈ అవతారంతో ఇంటర్వ్యూ కెళ్తే ఎవ్వడూ వుద్యోగమివ్వడు. చేతిలో సర్టిఫికెట్ల ఫైలు, ఎం.ఎస్సీ డిస్టింక్షన్. కేజీ నుండి పీజీ దాక ఇరవయ్యేళ్ల శ్రమ ఫలితం. అబ్బ, గొంతు తడారిపోతోంది. ఓ సోడా తాగితే... అమ్మో రూపాయిన్నర. అడుగులు భారంగా పడుతున్నాయి. ఏదో సేవా సమితి వారి చలివేంద్రం. గటగటా రెండు గ్లాసుల మంచి నీళ్లు తాగాడు. ప్రాణం కుదుటపడింది. పక్కనే చెట్టు. బస్‌స్టాప్ లాగుంది. అయిదారుగురు బస్సుకోసం కాబోలు నిరీక్షిస్తున్నారు. నీడకు, చల్లటిగాలికీ కొద్దిగా చమట తడారిపోతోంది. ఇంకా రెండు కిలోమీటర్లు. మరో సారి జేబు తడుముకున్నాడు. అదే రెండు రూపాయల బిళ్ల. బస్సెక్కితే... చివరి అస్త్రాన్ని తేలిగ్గా వదులుకోడు ఎవడైనా. మళ్లీ నడక...

నడచి నడచి అలసిపోయి విశ్రాంతి తీసుకుంటున్న నాన్న. వచ్చే మూడువేల పెన్షన్‌తో వృద్ధులైన అమ్మానాన్నల కాలక్షేపం. ఇరవైఅయిదేళ్లు ఏ లోటూ రాకుండా పెంచారు. చదివించారు. ఎదిగిన కొడుకు ఏదైనా సాయానికొస్తాడనుకుంటే దోబూచులాడే మబ్బుల్లా కొన్నాళ్లు ఉద్యోగం, మరికొన్నాళ్లు నిరుద్యోగం. ప్రస్తుతం మూడునెలలుగా తను నిరుద్యోగి. పల్లెలో తనకోసం కళ్లల్లో వత్తులేసుకుని ఎదురుచూసే అమ్మ "నీకు మంచి ఉద్యోగమొస్తే మేం కూడా నీతోనే రా" అంటుంది పిచ్చితల్లి! అక్క, డిగ్రీ వరకు చదువుకుని గృహిణిగా స్థిరపడిపోయింది. "మాంఛి పిల్లను చూసి పెళ్లి చేసుకోరా" అంటుంది. తాను దూరేటందుకు కంత లేదు. మెడకో డోలు' అంటాడు తను. పెద్దగా నవ్వుతుంది.

"ఒరేయ్ సుధాకర్!"

కేకకు వెనుదిరిగి చూశాడు. ఓ సందులోంచి గబగబా నడుచుకుంటూ వస్తున్న కిరణ్.

"ఏంట్రా, బాగేనా? ఎన్నాళ్లైంది కలవక. ఎక్కడుంటున్నావ్, ఏం చేస్తున్నావ్?"

"ఇదిగో ఇక్కడే ఇదే చేస్తున్నా"

"అంటే?"

"పద. టీ తాగుతూ మాట్లాడుకుందాం"

"ఇంత ఎండలో టీనా?"

"అయితే కూల్‌డ్రింక్ తాగుదాం పద!"

కూల్ డ్రింక్ సిప్ చేస్తూ అడిగాడు సుధాకర్ "చెప్పు, నువ్వేం చేస్తున్నావ్?"

"ఈ సందు చివర్లో వో చదువుల కొట్టుంది. అన్నంపెట్టి రెండు వేలిస్తారు. అంటే ఫ్రీ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్"

"మావూళ్లో జీతగాడికి అన్నంపెట్టి సంవత్సరానికి పదిహేనువేలిస్తారు"

"మనమూ వో రకమైన జీతగాళ్లమే కదా? కాకుంటే చదువుకున్న జీతగాళ్లం"

మౌనంగా కూల్‌డ్రింక్ సిప్ చేస్తున్నాడు సుధాకర్.

"ఇటెటు వెళ్తున్నావ్?"

"జయభేరిలో ఇంటర్వ్యూ"

"బెస్టాఫ్ లక్!"

"ఏమోరా, ఈ సమ్మర్‌లో ఇది నాలుగో ఇంటర్వ్యూ. సబ్జెక్టు చూడ్డమే కాదు. ఆరోగ్యం బాగుంటుందా? ఎన్ని గంటలు శ్రమ చేయగలవ్. పెళ్లి కాలేదు కదా! హాస్టల్‌లో వుండగలవా? సవాలక్ష కండీషన్లు. అన్నింటికీ తలాడించినా పోటాపోటీ పడ్తున్న నిరుద్యోగుల్లో ఎవడో వొకడికి మాత్రమే ఆ జాక్‌పాట్ తగులుతుంది"

"కాలం అలాంటిదిరా బాబూ! ఉపాధి అవకాశాలు నానాటికీ కుచించుకుపోతున్నాయి. ఐ.ఎం.ఎఫ్ పుణ్యమా అని వేల సంఖ్య పరిశ్రమలు మూతపడుతూ లక్షలాది మందిని వీధుల పాల్జేస్తున్నాయి. ఇంకా కొత్త ఉద్యోగాలెక్కడ? ఏపీపీఎస్సీ, నోటిఫికేషన్ కళ్ల చూడక ఎన్నేళ్లైంది? ప్రైవేటు కాలేజీల్లో సంవత్సరానికి తొమ్మిది లేదా పది నెలలే పని. తర్వాత రోడ్డు మీద. మళ్లీ ఇంకోచోట ఉద్యోగ మొస్తుందన్న గ్యారంటీలేదు. అదృష్టం కొద్దీ ఆ చిన్న కాలేజీలో ఉద్యోగం దొరికింది. పెద్ద చేపలు చిన్న చేపల్ని మింగే రోజులు. కార్పొరేట్ కాలేజీల పోటీకి వీడూ బోర్డు తిప్పేస్తే మళ్లీ రోడ్లే గతి!"

బడ్డీ కొట్లో క్లాక్ పన్నెండున్నర చూపిస్తోంది. "వస్తాన్రా, టైమవుతోంది"

"సరే వెళ్లిరా ఆల్‌ద బెస్ట్... అన్నట్టు, ఇక్కడ మ్యాథ్స్ వేకెన్సీ ఉన్నట్టుంది. ఓ పన్నెయ్. ఇంటర్వ్యూకు అటెండయి యిటురా. ఇక్కడ కూడా కనుక్కుందాం. ఎక్కడో వో దగ్గర పని దొరకడమేగా కావలసింది"

"అంతే, అంతే. అలాగే వస్తాన్రా. సీయూ"

బయల్దేరబోతున్నాడు సుధాకర్.

"ఇది బస్‌స్టాపే. ఇరవయ్యొక్కటో నంబరు బస్సు ఎక్కు. సరిగ్గా జయభేరి ముందాగుతుంది"

"అవుననుకో, కానీ... బస్సు..."

నిరుద్యోగి పాట్లు పడ్డవాడు కాబట్టి వెంటనే అర్థం చేసుకున్నాడు కిరణ్. "నిన్ననే జీతం తీసుకున్నా. యింద" అంటూ పది రూపాయల నోట్లు వో పది లెక్కపెట్టి సుధాకర్ జేబులో కుక్కాడు.

"వద్దురా" మొహమాట పడ్డాడు సుధాకర్.

"ఉండనీవోయ్. మళ్లీ నేను రోడ్డు మీద పడితే యిద్దువులే"


ఇరవయ్యొకటో నంబరు బస్సొచ్చి ఆగింది. జనాన్ని

రాత్రి పదిన్నర దాకా వర్క్ వుంటుంది. స్టడీ అవర్స్ సూపర్‌విజన్, పేపర్ వ్యాల్యుయేషన్ క్షణం తీరిక లేకుండా బండ చాకిరీ, కార్పొరేట్ కల్చర్ విద్యారంగానికి సోకిన తరువాత నిరుద్యోగులను పిండుకుని కోట్లలో లాభాలు దండుకుంటున్నారు.

## బట్టతలకు బంకమట్టి...?

కొందరికి తల ముందు భాగంలోని జుట్టు రాలిపోయి బట్టతల వచ్చినట్లుగా కనిపిస్తుంటుంది. దీన్ని గురించి దిగులు పడినా, టెన్షన్ పెంచుకున్నా మరింత జుట్టు రాలిపోవటం మాత్రం ఖాయం. అందువల్ల ఒక ఔన్సు కొబ్బరి పాలలో రెండు టీ స్పూన్ల పసుపు పొడి కలిపి తలకు పట్టించుకుని అరగంట తరువాత కడిగేయాలి. ఆహారపు అలవాట్ల వల్ల కూడా జుట్టు రాలిపోతుండవచ్చు. కొబ్బరికాయ, సలాడ్లు, పళ్లు, ఆకుకూరలు ఆహారంలో చేర్చుకోవటం వల్ల జుట్టుకు బలం చేకూరుతుంది. తలకు కొబ్బరినూనె అంటుకుని మసాజ్ చేసుకుని, తలంటుకు ముందు పది నిముషాల పాటు తట్టుకునే వేడిమి గల ఎండలో నిలబడాలి. బంకమట్టితో బ్రాహ్మిని కలిపి ముప్పావు అంగుళం దట్టంగా తలకు పట్టించుకుని అరగంట వుంచుకుని కడిగేసుకోవాలి. దీని వల్ల జుట్టు రాలకుండా ఎదుగుతుంది. చివరి రెండు చిట్కాలతో చుండ్రును కూడా నివారించుకోవచ్చు.

ఎస్.



నెట్టుకుంటూ లోపలికి దూరాడు సుధాకర్.

జయభేరి గేట్ కీపరుకు తనొచ్చిన పని, అడ్రస్సూ రాసిచ్చి లోపలికి ప్రవేశించాడు. రిసెప్షనిస్టు ఏం కావాలి అన్నట్టుగా చూసింది. కాల్ లెటర్ చూపించాడు. ఆ లెటర్‌ను అటూ ఇటూ తిప్పి చూసి "వెయిటింగ్ రూంలో కూర్చోండి. ఇంటర్వ్యూ టూవో క్లాక్‌కు బిగినవుతుంది. ఈలోగా పనివుంటే చూసుకుని రండి" అంది.

తనకు వేరే పనేముంది? కాలేజీ అంతా కలియ చూశాడు. బ్లాక్స్ బ్లాక్స్‌గా విభజించబడివున్న విశాలమైన క్యాంపస్. దాదాపు రెండువేల మందిని ఎకామిడేట్ చెయ్యవచ్చు. లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు మరో క్యాంపస్, గర్ల్స్‌కు వేరే క్యాంపస్. ఇవికాక రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాల్లో బ్రాంచీలు.

లంచ్ అవర్. తనకూ ఆకలేస్తోంది. పొద్దున పదిన్నరకు తిన్న అన్నం అరిగిపోయింది. అన్నదాతా సుఖీభవ! జ్యోతి కాలేజీలో పన్చేసే సుధీర్ తనకు ఈ మూడునెలలుగా భోజనం పెట్టి నీడ కల్పిస్తున్నాడు. ఖర్చులు వాడితో షేర్ చేసుకుందామన్నా ఏమున్నయ్ తన దగ్గర. వాణీ కాలేజీలో పన్చేసేటప్పుడు మిగుల్చుకోడానికేమీ కుదరలేదు. అమ్మ అనారోగ్యం. నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఇంటికి పంపాడు. మిగిలిన వెయ్యో నెలవారీ ఖర్చులకు అంతంత మాత్రంగా సరిపోయాయి. ఇప్పుడు అమ్మ ఆరోగ్యమెలా వుందో! ఒకసారివెళ్లి చూసొద్దామనుకుంటే ఈ సమ్మర్‌లోనే నాలుగు కాలేజీలకు అప్లై చేస్తూ వుద్యోగం వెతుక్కోవాలి. నిరుద్యోగులు రోడ్డు మీద పడేకాలం. అయినా ఇంట్లో కూర్చుని గోళ్లు గిల్లుకోవడమేగా చేసే పనేముంది?

హోటల్‌కెళ్లి టిఫిన్ చేస్తే ... వద్దులే... ఆ డబ్బులు పెడితే నాల్రోజులు కూరగాయల కొస్తయ్. వెయిటింగ్‌రూంలో ఫ్రిజ్ వుంది. నాలుగు గ్లాసుల కూల్‌వాటర్ తాగి ఆకలి తీర్చుకున్నాడు. అక్కడే తనలాంటి నిరుద్యోగులు పాతిక ముప్పై మందున్నారు. బహుశా ఇంటర్వ్యూకి వచ్చివుంటారు. చేతుల్లో ఫైళ్లు, అందులో యిద్దరు ముగ్గురు తనకు తెల్సిన వాళ్లే వున్నారు. వాళ్లల్లో ఒకతను విష్ చేశాడు. మూడేళ్లుగా వివిధ కాలేజీల్లో పన్చేస్తున్నాడు. "ఈ కార్పొరేట్ కాలేజీలొచ్చిం తర్వాత మనమంతా మొబైల్ ఫోర్స్‌మయ్యాం. ఎక్కడ పడితే అక్కడికెళ్లాలి. ఈ కాలేజీకి హైదరాబాద్, విజయవాడ, విశాఖ లాంటి ఐదారు పట్టణాల్లో బ్రాంచీ లున్నాయి. ఎక్కడికెళ్లమన్నా అక్కడికెళ్లడానికి సిద్ధం" అతని పేరు రమణ. తనకు మాత్రం ఒక్క పట్టణమే స్థిరమనే దేముంది? ఎక్కడికి పంపుతామన్నా వెళ్తానని చెప్పాల్సిందే.

టీపాయ్ మీద వున్న న్యూస్ పేపర్ అందుకున్నాడు. హత్యలు, స్త్రీలపై అత్యాచారాలూ, బాంబుల మోత, రైతుల ఆత్మహత్యలు ఇవే వార్తలు. రైతులేం ఖర్మ విద్యార్థులూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ర్యాంకుల, మార్కుల వేటలో తల్లిదండ్రులూ, కాలేజీ యాజమాన్యాలూ విద్యార్థుల్ని విపరీతమైన వొత్తిడికి గురి చేస్తున్నారు. జయభేరి ర్యాంకుల్లోనే కాదు, విద్యార్థుల ఆత్మహత్యల్లోనూ ముందు వరుసలో నిలుస్తుంది. మొన్నటికి మొన్న ఓ అబ్బాయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్లో మార్కులు తక్కువ వచ్చాయని తల్లిదండ్రులు విపరీతంగా తిట్టారు. ఇంత డబ్బు పోసి చదివిస్తున్నాం, ఇవేనా మార్కులు అని గోలపెట్టారు. లెక్చరర్స్ కూడా అందరి ముందు పట్టుకుని దులిపేశారు. వీటికి తట్టుకోలేని సెన్సిటివ్ సోల్ ఆత్మహత్యకు పూనుకుంది. ఈ ఆత్మహత్యలన్నీ నిజానికి నిరసన చర్యలే. కానీ, ఎవ్వరూ పట్టించుకున్నట్టు లేరు. కొన్ని రాజకీయ పార్టీలూ, విద్యార్థి సంఘాలూ ప్రకటనలు చేసి వూరుకున్నాయి. ప్రభుత్వం కమీషన్‌ను వేసి చేతులు దులుపుకుంది. యాజమాన్యం నిబ్బరంగానే వుంది. తల్లిదండ్రులు తమ పిల్లల్ని అక్కడ చేర్పిస్తూనే వున్నారు. ఇన్ని నిండు ప్రాణాలు బలిగొన్న కాలేజీలోనా తను పనిచేయబోయేది? మనసు ఎదురు తిరుగుతోంది. దాన్ని అణిచిపెట్టాడు సుధాకర్.


మూడున్నరకు పిలిచారు తనని. సర్టిఫికెట్లు చూశారు. ప్రాబబిలిటీలోనూ, ట్రిగనామెట్రీ, క్యాల్కులస్‌లో ప్రశ్నలడిగారు. అన్నింటికీ సరైన సమాధానాలే చెప్పాననుకున్నాడు సుధాకర్. హాస్టల్‌లో వుండగలవా? మళ్లీ అదే ప్రశ్న. తెల్లవారు ఝాము నుంచి రాత్రి పదిన్నర దాకా వర్క్ వుంటుంది. స్టడీ అవర్స్, సూపర్‌విజన్, పేపర్ వ్యాల్యుయేషన్ క్షణం తీరిక లేకుండా బండ చాకిరీ, కార్పొరేట్ కల్చర్ విద్యారంగానికి సోకిన తరువాత నిరుద్యోగులను పిండుకుని కోట్లలో లాభాలు దండుకుంటున్నారు. ఫ్రీ లాడ్జింగ్, బోర్డింగ్ పేరిట ఎంత శ్రమ దోపిడీ?

తనలాంటి చేపలు కార్పొరేట్ కాలేజీల గాలానికి తగలక తప్పదు. హాస్టల్‌లో వుంటాననీ, ఏ బ్రాంచీలోనైనా పని చేయడానికి సిద్ధమేననీ చెప్పాడు. ఏ క్యాల్కులేషన్స్ వేశారో గానీ సుధాకర్‌కు ఆ అవకాశం రాలేదు.

సాయంత్రానికి కిరణ్ దగ్గరకు చేరాడు. వాడిపోయిన మొహం చూస్తేనే సగం అర్థమైంది "ఏరా ఇంటర్వ్యూ ఎలా చేశావు?" ఆసక్తితో

## యోగాసనాలతో మధుమేహం తగ్గుతుంది

ఒకప్పుడైతే వంశపారంపర్యంగా వస్తుందని అందరూ అనుకునేవారు కానీ, ఇవాళ ప్రతి ముగ్గురిలో ఒకరికి మధుమేహం వస్తూంది. ఈ వ్యాధి రావటానికి అతిముఖ్యకారణం, రక్తంలో చక్కెర శాతం ఎక్కువ కావటం. పాంక్రియాస్‌లో శరీరానికి కావలసినంత ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోతే, శరీరం ఆహారంలో తీసుకున్న చక్కెరను గ్రహించి దాన్ని శక్తిగా మార్చుకోలేదు. ఫలితంగా మూత్రవిసర్జన అధికం కావటం, విపరీతమైన అలసట, బరువు తగ్గటం, కళ్లు మసకలు కమ్మటం, చర్మవ్యాధులు వగైరా వస్తుంటాయి. అధికరక్తపుపోటు, మూత్రపిండాలు సరిగా పని చెయ్యకపోవటం జరుగుతాయి. సాధారణంగా జీవితాంతం ఈ వ్యాధితో ఇబ్బంది పడవలసిందే. కానీ యోగాసనాలతో దీన్ని శాశ్వతంగా నివారించుకోవచ్చునని నిపుణులు కచ్చితంగా చెబుతున్నారు. మూడు నుంచి నాలుగు నెలల్లో తగ్గుతుందట. ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగాసనాలు వెయ్యటం వల్ల పాంక్రియాస్ యథావిధిగా పని చెయ్యటం ప్రారంభమై, మధుమేహవ్యాధి తగ్గిపోతుంది. ఆసనాలతో పాటు శరీరానికి కావలసిన ఆహారనియమాలనూ తప్పకుండా పాటించాలి. పాదహస్తాసనం, మరి కొన్ని ఆసనాలతో చాలామందికి మధుమేహం తగ్గిపోయిందని జనం కూడా చెబుతున్నారు.



ఎన్.